జగనన్న కాలనీలకు మహర్దశ

- మౌలిక సౌకర్యాల కల్పన
- అమృత్ నిధులు రూ.111.77 కోట్ల మంజూరు

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల మంది పేదలకు సెంటు, సెంటున్నర ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. ఇళ్లు కట్టించే బాధ్యతనూ ప్రభుత్వమే తీసుకుంది. ఏలూరులో ఎమ్మెల్యే ఆళ్ల నాని 30 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కొమడవోలు, చొదిమెళ్ల, పోణంగి ప్రాంతాల్లో భారీ లేఅవుట్లలో జగనన్న కాలనీలు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే నాని పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే ఆ కాలనీల్లో విద్యుత్ సౌకర్యం పూర్తిస్థాయిలో ఉండేలా సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. తాజాగా తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థకు భారీగా నిధులు మంజూరు చేశారు. అమృత్ పథకం 2.0లో జగనన్న కాలనీలకు మహర్దశ రానుంది. ఎన్నడూలేని విధంగా తాగునీటి సరఫరాకు రూ.23.79 కోట్లు నిధులు వెచ్చించనున్నారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకుంటారు. మురుగునీటి పారుదల వ్యవస్థ, ట్రీట్‌మెంట్ ప్లాంట్ వంటివాటికి 87.98 కోట్లు నిధులు ప్రభుత్వం కేటాయించింది. ఇటీవల ఎమ్మెల్యే నాని అమృత్ పథకం 2.0లో పనులకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది చివరి నాటికి తొలిదశ నిర్మాణాలు పూర్తి చేసి పేదలకు ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే నాని ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నారు.


చొదిమెళ్ల జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు


కొమడవోలు జగనన్న కాలనీలో విద్యుత్ సబ్‌స్టేషన్

ప్రతి పేదవాడికీ ఇల్లు



నియోజకవర్గంలో ప్రతి పేదవానికీ ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఎమ్మెల్యే నాని విశేష కృషి చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటిలోనూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. ఎమ్మెల్యే నాని నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ.. అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయించారు.

– బత్తిన విజయకుమార్, కార్పొరేటర్, 27వ డివిజన్

పేదల ఆకాంక్షలకు అనుగుణంగా



పేదల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే నాని అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఏలూరు జగనన్న కాలనీల్లో తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇస్తూ అమృత పథకంలో రూ.23.79 కోట్లు మంజూరు చేయించారు. జగనన్న కాలనీల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు భారీగా నిధులు కేటాయించారు. ఇవన్నీ పనులు చేపడితే జగనన్న కాలనీలు రూపురేఖలు మారిపోనున్నాయి.

– మున్నుల జాన్‌గురునాథ్, ఏలూరు కోఆప్షన్ సభ్యుడు

నానితో పేదలకు మేలు



నియోజకవర్గంలో పేదలకు ఎమ్మెల్యే నాని హయాంలో మాత్రమే మేలు జరిగింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించారు. పేదలకు ఇళ్లు, ప్రజలకు తాగునీరు, అభివృద్ధి పనులు చేసిన ఏకైక ఎమ్మెల్యే ఆళ్ల నాని. జగనన్న కాలనీల్లో రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, మురుగు నీటి పారుదల వ్యవస్థల ఏర్పాటు ద్వారా ప్రజలు సంతోషంగా జీవించేలా చర్యలు చేపడుతున్నారు. సీఎం జగన్ పథకాలు ప్రతి ఇంటికీ చేరవేస్తూ ఉత్తమ సేవలు అందించాలి.

– ఎస్‌కే రియాజ్ అలీఖాన్, వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు

క్లుప్తంగా

కూరగాయల పంపిణీ


కూరగాయలు పంపిణీ చేస్తున్న బొరగం ప్రతినిధులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని బొరగం ఫౌండేషన్ చైర్మన్ బొరగం దుర్గా ప్రసాద్ దొర కోరారు. వరద ప్రభావిత ప్రాంతాలైన వేలేరుపాడు మండలానికి చెందిన సుమారు 200 మంది నిర్వాసితుల కుటుంబాలకు బొరగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూరగాయలు పంపిణీ చేసినట్టు ఏలూరులో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఒకేల శశిధర్, పాము రామకృష్ణ, సున్నం రాజేష్, ధర్మల శివ, ఎస్ శ్రీకాంత్, కె.వెంకటేష్, ఎస్ సుజాత, ఎస్ రమేష్, ఎస్ శ్యామల, వాలంటీర్లు పాల్గొన్నారని తెలిపారు.

28న ఏలూరులో ర్యాలీ

ఏలూరు (టూటౌన్): రాజ్యాంగబద్ధమైన ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 28న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఏలూరులో భారీ ర్యాలీ, అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్టు జేఏసీ అడహాక్ కమిటీ పేర్కొన్నారు. స్థానిక పెద్ద పోస్టాఫీస్ ఆవరణలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. పదోన్నతుల్లో రిజర్వేషన్లు కోసం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అడహాక్ జేఏసీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుగా దాసరి నాగేంద్ర, చైర్మన్‌గా చొప్పల సాయిబాబా, వైస్ చైర్మన్లుగా ఎ.సర్వేశ్వరరావు, జె.రవీంద్ర, జి.కృష్ణ, ఎం.మహంకాళి, కన్వీనర్‌గా జి.మధుసూదనరావు, కో కన్వీనర్లుగా కె.సత్యనారాయణ, ఎన్ అప్పారావు, ఎ.వీరయ్య, ఎన్.రవికుమార్, జి.స్వరూప్ దత్, పి.లక్ష్మణుడు, ఎ.సాయిరాజు, విద్యాసాగర్, కోశాధికారిగా జి.వెంకటేశ్వరరావులను ఎన్నుకున్నారు. సమావేశానికి రాష్ట్ర గౌరవ సలహాదారుడు బేతాళ సుదర్శనం హాజరయ్యారు.

తల్లిపాలు పిల్లలకు అమృతం


పోణంగిలో గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న దృశ్యం

ఏలూరు రూరల్: తల్లిపాలు పిల్లలు అమృతంతో సమానమని ఏలూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ అన్నారు. సోమవారం పోణంగి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పసిపిల్లలు, పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారని వివరించారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు గుడ్లు, పౌష్టికాహారం కిట్లను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను సకాలంలో పూర్తిచేయాలి

దెందులూరు : నాడు–నేడు, మన బడి పథకం ప్రాధ్యానతను ఉపాధ్యాయులు సీరియస్‌గా తీసుకుని మిగిలిన పనులు పూర్తి చేయడానికి తమ వంతు కృషి చేయాలని దెందులూరు మండల విద్యాశాఖాధికారి అన్నమ్మ అన్నారు. సోమవారం మండలంలోని సీతంపేట పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు, మన బడి పనులను పరిశీలించారు. పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలతో పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నాలుగు జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి సుజాత ఉన్నారు.

పక్కాగా భూముల రీ సర్వే


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కోమటిలంక గ్రామస్తులు

ఏలూరు రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూమల రీ సర్వే పక్కాగా కొనసాగుతోందని తహసీల్దార్ బి.సోమశేఖర్ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయనకు కోమటిలంకకు చెందిన ఓ కుటుంబ సభ్యులు కుటుంబ వివాదం కొనసాగుతున్నందున రీసర్వే నిలుపుదల చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. పలువురు మహిళలు ఇంటి స్థల, రేషన్‌కార్డు కోసం దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూములన్నీ నిర్ణీత కాల పరిమితిలో పూర్తి చేయాల్సుందన్నారు. వ్యక్తిగత, కుటుంబ తగాదాల కారణంగా రీసర్వే నిలుపుదల చేయడం సాధ్యం కాదని, పెద్దల సమక్షంలో సమస్య పరిష్కరించుకోవాలని, లేనిపక్షంలో కోర్టు ద్వారా న్యాయం పొందాలని సూచించారు. గ్రామాల్లో భూముల రీసర్వే భూమి హక్కుదారులకు భవిష్యత్తులో వివాదాలు లేకుండా పక్కా రికార్డులు, సరిహద్దులు నిర్ణయించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎం సరళకుమారి తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మరణం తీరని లోటు


గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం యావత్ ప్రజానీకానికి తీరని లోటని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ అన్నారు. స్థానిక నరసింహారావుపేటలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ ఎన్నో సామాజిక పోరాటాలు చేశారని, తెలంగాణ పోరాటంలో తనకంటూ ఒక ప్రత్యేకతను కల్పించుకుని కొన్ని వేల మంది కళాకారులను తయారు చేసిన గొప్ప సామాజిక సంఘసంస్కర్త అని కొనియాడారు. గద్దర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొనికెళ్ల రవిప్రసాద్, గారపాటి నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పలు సంఘాల సంతాపం

ప్రజా గాయకుడు జననాట్యమండలి రాష్ట్ర నాయకడు గద్దర్ మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. ఎన్నో ప్రజాసమస్యలపై కళారూపాలను రూపొందించి, పాటలు రచించి వాటిని ప్రదర్శించడం ద్వారా ప్రజలను చైతన్య పర్చడంలో గద్దర్ చూపించిన కృషి మువలేనిదని ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా కన్వీనర్ బళ్ల కనకదుర్గారావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, నాయకులు తమ్మా విశ్వేశ్వరరావు, పల్లె వెంకట నారాయణ, గేదెల నాగేశ్వరరావు, తూతిక ధనుంజయ, పాటూరి నాగేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, కె.జగన్, పోలా భాస్కర్, ఎర్రా వెంకటేశ్వర్లు తదితరులు పేర్కొన్నారు.

గద్దర్ కుటుంబానికి అండగా నిలవాలి

ఏలూరు (టూటౌన్): ప్రజాగాయకుడు గద్దర్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలవాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఎమ్మెల్సీ కేటాయించాలని గద్దర్ నిర్మించిన మహాబోధి స్కూలుకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వాలని ఆల్ ఇండియా దళిత క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు పెరికె వరప్రసాదరావు కోరారు. గద్దర్ మృతి పట్ల ఆయనకుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నేతన్నల సమగ్రాభివృద్ధికి చట్టం చేయాలి


స్వాతంత్య్ర సమరయోధుడు ప్రగడ కోటయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): చేనేత కార్మికుల సమగ్రాభివృద్ధికి చట్టం చేయాలని, చేనేతకు మరణ శాసనమైన జీఎస్టీ నుంచి చేనేతను మినహాయించాలని, చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు కోరారు. ప్రపంచ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక పత్తేబాద మరకవారి వీధి సెంటర్లో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చేనేత కార్మికులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. చేనేత మగ్గం పతాకాన్ని ఆదిశేషు ఆవిష్కరించారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికులకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రోద్యమంలో ప్రధాన భూమిక పోషించినది చేనేత అని గుర్తు చేశారు. దేశంలో చేనేత రంగంపై ప్రత్యక్షంగా 1.30 కోట్ల మంది, పరోక్షంగా 9 కోట్ల మంది ఆధారపడి జీవిస్తున్నట్టు చెప్పారు. ఇంతటి విశిష్టత కలిగిన చేనేత రంగం నేడు తీవ్ర సంక్షోభంలో రుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేతకు రూ.25 వేల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్రాన్నికోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వాలన్నారు. ములకల ప్రసాద్, కుర్మా నాగేశ్వరి, కుర్మా వరలక్ష్మి, గుత్తి అచ్చియ్య, వాసా భాస్కర్, గోరు సూర్యనారాయణ, రుబ్బి రామలింగం, బలిశెట్టి వెంకటేశ్వరరావు, కనకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

శనివారపుపేటలో..

ప్రపంచ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడుపు కన్నయ్య మాట్లాడారు. విదేశీ వస్త్ర బహిష్కరణ చేసి స్వాతంత్య్ర మా జన్మహక్కు అంటూ నాడు స్వాతంత్య్ర ఉద్యమంలో చేనేత కార్మికులు అగ్రభాగాన నిలిచారని గుర్తుచేశారు. అటువంటి చేనేత రంగాన్ని నేటి పాలకులు పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు 11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఆప్కో ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, ఏపీ చేనేత కార్మిక సంఘం కార్యకర్తలు మాడ వెంకటేశ్వరరావు, గుత్తి పోతురాజు, పిచ్చుక నాగరాజు, పేరక వెంకటేశ్వరరావు, గుంటూరు సత్యవతి, బళ్ల కోటేశ్వరరావు, బళ్ల లక్ష్మి, పిచ్చుక హైమావతి తదితరులు పాల్గొన్నారు.


పత్తేబాదలో మాట్లాడుతున్న ఆదిశేషు


శనివారపుపేటలో మాట్లాడుతున్న కన్నయ్య

నేతన్నలకు అండగా సీఎం జగన్

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేనేత కార్మికుల కష్టాలు తెలుసుకుని నేతన్న నేస్తం పథకం ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ నేత, చేనేత సహకార సొసైటీ చైర్మన్ కొల్లిపాక సురేష్ అన్నారు. సోమవారం పత్తేబాద్‌లో చేనేత సంఘం భవనం వద్ద స్వాతంత్య్ర సమరయోధుడు, చేనేతకారుడు ప్రగడ కోటయ్య చిత్రపట్టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మగ్గం ఉన్న ప్రతి కార్మిక కుటుంబానికీ ఏడాదికి రూ.24 వేలు సహాయం చేసి ముఖ్యమంత్రి చేనేత కార్మికుల ఆత్మబంధువయ్యారని కొనియాడారు. ఏలూరులో నగరంలో చేనేత కార్మిక కుటుంబాలు చిన్నపాటి వేడుకలు నిర్వహించుకునేందుకు ఎమ్మెల్యే ఆళ్ల నాని కమ్యునిటీహాలుకు స్థలం కేటాయించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్యం


మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరాజు

ఏలూరు రూరల్: నులిపురుగుల నివారణతో పిల్లలు, పెద్దలు మరింత ఆరోగ్యవంతంగా జీవించవచ్చని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు అన్నారు. ఆగష్టు 10న వరల్డ్ డి వామింగ్ డేని పురష్కరించుకుని సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ కడుపులో నులిపురుగుల పెరగడం వల్ల పిల్లలు ఎదుగుదల మందగిస్తుందని చెప్పారు. పెద్దల ఆరోగ్యంపై సైతం ప్రభావం కనిపిస్తుందన్నారు. ఈ సమస్య నివారణకు ఏడాదికి ఒకసారైనా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని, ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆగష్టు 10న అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులు, స్కూల్స్ పిల్లలు, కళాశాలలో చదువుకుంటున్న యువతకు నులిపురుగు నివారణ మాత్రలు అందించాలన్నారు. చాటపర్రు పీహెచ్‌సీ వైద్యురాలు చందన మాట్లాడుతూ ఒకటి నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు సగం మాత్ర కడుపులో వేయాలన్నారు. మాత్రలు వేసుకున్న పిల్లలను కొద్దిసేపు గమనించాలని సూచించారు. రెండు నుంచి 18 ఏళ్ల యువతీ యువకులకు రెండు మాత్రలు వేయాలన్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి మాత్రలు ఇవ్వొదని సూచించారు. అనంతరం ఎంపీపీ చేతుల మీదగా ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సెంటర్ టీచర్లు, వైద్య సిబ్బందికి మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ వై.సుజాత, గుడివాకలంక ఎంఈఓ ఆనంద్, ఎంఈఓ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై పోలీసుల గస్తీ

దెందులూరు : మండలంలోని జాతీయ రహదారిపై గుండుగొలను, దెందులూరు, సోమవరప్పాడు బీట్లను ఎస్సై ఐ.వీర్రాజు, సిబ్బంది సోమవారం రాత్రి తనిఖీ చేశారు. గార్డు రికార్డు బుక్‌లను పరిశీలించారు. హైవేపై అనునిత్యం గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. ట్రాఫిక్, రోడ్డు ప్రమాదా లు నమోదు కాకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని, అర్ధరాత్రి లారీలు ఆపి డ్రైవర్లకు ఫేస్ వాష్, వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు.

వేగంగా అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు


వన్‌టౌన్ అరుంధతి పేటలో డ్రెయిన్ పనులు

ఏలూరు టౌన్: ఏలూరు వన్‌టౌన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు. దశాబ్దాలుగా వన్‌టౌన్ ప్రాంతంలో ప్రజలు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలం వస్తే చాలు రోడ్లు మురుగునీటితో నిండిపోవటం, ఇంటి పరసరాల్లోనూ వర్షపు నీరు నిలిచిపోయేది. పాలకులు మారినా వారి కష్టాలు అలాగే మిలిగిపోయాయి. ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేక దృష్టి సారించి రూ.1 కోటితో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అరుంధతీపేట, వైఎంహెచ్‌ఏ హాలు, రామకోటి, గంగానమ్మ గుడి ప్రాంతం, వెంకన్న చెరువు ప్రాంతాల్లో ప్రస్తుతం అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు కొనసాగుతున్నాయి. సుమారుగా 15 అడుగులు లోతులో డ్రెయినేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసి, డ్రెయిన్ క్లీన్ చేసేందుకు వాటికి అనుసంధానంగా మధ్యంలో మ్యాన్‌హోల్ నిర్మాణం, మురుగనీటిని ఫిల్టర్ చేసేందుకు ప్రత్యేకంగా ట్యాంకులను నిర్మిస్తున్నారు. కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల, వైఎస్ఆర్‌సీపీ నాయకులు జిజ్జువరపు రమేష్ ఆధ్వర్యంలో డ్రెయినేజీ పనులు చేపడుతున్నారు.

వీఆర్‌ఏలకు కనీస వేతనం ఇవ్వాలి

ఏలూరు (టూటౌన్): వీఆర్‌ఏలకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్ లింగరాజు కోరారు. వీఆర్‌ఏల సంఘం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం వీఆర్‌ఏలు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను లింగరాజు ప్రారంభించి మాట్లాడారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాజీ, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సంఘం జిల్లా కోశాధికారి గంగాధరరావులు మాట్లాడారు. నామిని వీఆర్ ఏలను వీఆర్‌ఏలుగా గుర్తించాలని, అర్హత ఉన్న వారికి నాలుగో తరగతి ఉద్యోగులుగా అవకాశం ఇవ్వాలని, వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీక్షలు మంగళవారం కూడా కొనసాగుతాయన్నారు. దీక్షలకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు బి.సోమయ్య, కె.విజయలక్ష్మి తమ సంఘీభావం తెలిపారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	38
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	34
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	38
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	24
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	29
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	27
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	32
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	34
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	08.00	4794	32
ఏలూరు – బీహెచ్‌ఈఎల్	22.15	34820	34
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	31
ఏలూరు –తిరుపతి	16.00	4830	30

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

దెందులూరు: తల్లిపాలతో చిన్నారుల ఆరోగ్యం, భద్రత, అభివృద్ధి ముడిపడిఉందని విజయవాడ కనకదుర్గమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి అన్నారు. సోమవారం దెందులూరులో సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను వేదకుమారి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీల యూనియన్ నాయకురాలు రంగనాయకమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు శైలజ, లక్ష్మి, కొత్తపల్లి లక్ష్మి, విజయలక్ష్మి, ఆయాలు, గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్‌ల అందజేత

పెదవేగి : ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని చక్కటి ఆరోగ్యం సొంతం చేసుకోవాలని జెడ్పీ వైస్‌చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన టీహెచ్‌ఆర్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు జగనన్న సంపూర్ణ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె మేరిబాయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదవేగిలో...

తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. సోమవారం పెదవేగిలో 123 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ తాతా రమ్య మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమని అన్నారు. అనంతరం గర్భిణులు ,బాలింతలకు జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ సిహెచ్ పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, అను రాధ, మల్లిక మహిళా పోలీసు జ్యోతి పాల్గొన్నారు.

వంగూరులో...

తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమని పెదవేగి మండలంలోని వంగూరులో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతరత్నం హాజరయ్యారు. గర్భిణులు ,బాలింతలకు జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలి రూతు, ఎంపీటీసీ జి మరియమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు తలారి లావణ్య, సిహెచ్ అనురాధ, ఎన్ మల్లమ్మ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.